# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

## ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- జోగులాంబ గద్వాల కలెక్టర్ బి.యం.సంతోష్

**గద్వాల సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసే విధంగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాల మున్సిపల్ పరిధిలోని జమ్మిచెడు కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద మంజూరైన ఇండ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు.ఇంటి నిర్మాణం పనులలో నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మొత్తం 05 మంజూరు కాగా,పనులన్నీ వివిధ దశలలో పురోగతిలో ఉన్నాయన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసుకునేలా వారికి అవసరమైన ఇసుక మట్టి అందించే విధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవడానికి ప్రభుత్వ నిధులను ఎప్పటికప్పుడు డబ్బులు వారి ఖాతాకు జమ చేయాలని కలెక్టర్ తెలిపారు. టెక్నికల్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, పనులను పూర్తి చేసే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డిఈ కాశీనాథ్, ఏఈ ప్రకాష్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ తదితరులు హాజరయ్యారు.



దామరగిద్ద తండాలో క్షీరాభిషేకం చేస్తున్న భూనిర్వాసితులు

## పరిహారం పెంపుపై నిర్వాసితుల హర్షం

**నారాయణ పేట, దామరగిద్ద, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా రైతులకు సాగునీరు మరియు త్రాగునీరు అందించనున్న మక్తల్ - నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ఎకరాకు రూ.20 లక్షల నష్టపరిహారం అందిస్తామని ప్రకటించడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పరిహారం పెంపులో కీలకంగా వ్యవహరించిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణికారెడ్డికి రైతుల తరపున జల సాధన సమితి జిల్లా కో-కన్వీనర్ హెచ్.నర్సింహా కృతజ్ఞతలు తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన పనులు ప్రారంభించి ఈ ఎత్తిపోతల పథకాన్ని త్వరితగతిన పూర్తి చేసి సాగునీరు అందించాలని విజ్ఞప్తి చేశారు. దామరగిద్ద తాండ భూమి కోల్పోతున్న రైతులను సీఎం రేవంత్ రెడ్డి, చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో రైతులు గోపాల్‌నాయక్, శరణ్‌నాయక్, శంకర్‌నాయక్, దేవ్యా నాయక్, సేన్య నాయక్, హున్య నాయక్, శివ్య నాయక్, లాల్య నాయక్, కేశలమ్మ ఉన్నారు.

## పెబ్బేరు- కొల్లాపూర్ మధ్య రాకపోకలు బంద్

**తెగిపోయిన రోడ్డును పరిశీలించిన తహసీల్దార్, ఎస్సై**

**పెబ్బేరు,సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలంలో కొల్లాపూర్ వెళ్లే ప్రధానరహదారి చెనిమిల్ల శేరుపల్లి మధ్యలో బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతున్నది.గురువారం పడిన భారీ వర్షానికి పైన ఉన్న గ్రామాలను నుంచి నీరు ఎక్కువగా రావడంతో నీటి ప్రహానికి మట్టి కొట్టుకుపోయి రాకపోకలు నిలిచిపోయాయని కొట్టుకపోయిన రోడ్డును శుక్రవారం ఉదయం స్థానిక తహసిల్దార్ మురళిగౌడ్,ఎస్సై యుగంధర్ రెడ్డి పరిశీలించి రాకపోకలకు సిబ్బందిని పెట్టి ఆపివేశారు. ఎవరు కూడా ఇటు నుంచి వెళ్లకూడదని శ్రీరంగాపూర్ మీదుగా కొల్లాపూర్ వెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఆర్ఐ రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డును పరిశీలిస్తున్న స్థానిక తహసిల్దార్, ఎస్సై (ఇన్‌సెట్లో) నీటి ప్రవాహానికి కోసుకుపోయిన రోడ్డు

# 600 మెట్రిక్ టన్నుల యూరియా

**మహబూబ్‌నగర్ జిల్లాకు సరఫరా..**

- ప్రతి రైతుకూ అందేలా చర్యలు
- స్టాక్ అన్ని మండలాలకు సరఫరా చేయాలి
- పత్తి కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయండి
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ విజయేంద్ర బోయి



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** ఈ జిల్లాకు ఆరువందల మెట్రిక్ టన్ల యూరియా సరఫరా అయింది అని అన్ని మండలాలకు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల తో కలెక్టర్ యూరియా పంపిణీ పై సమీక్షి ంచి ఆదేశాలు జారీ చేశారు.అన్ని మండల స్టాక్ పాయింట్లకు యూరియా సరఫరా చేసి మండలం లో ఏ గ్రామంలో రైతుకు యూరియా అందలేదో వారికి వ్యవసాయ విస్తరణ అధికారులు రైతు వేదికల్లో టోకెన్ లు జారీచేసి యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పత్తి కొనుగోలుకు సిద్ధంగా ఉండాలి**

కలెక్టర్ 2025 26 వానాకాలం సీజన్ లో అక్టోబర్ రెండవ వారం లోరైతులు పండించిన పత్తి పంటను కొనుగోలు చేయడానికిఅన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విసి కాన్ఫరెన్స్ హాల్‌లో వానాకాలం 2025 26 మార్కెటింగ్ సీజన్లో పత్తి కొనుగోళ్లపై సి.సి.ఐ,మార్కెటింగ్, జిన్నింగిల్లుల యజ మానులు,అగ్ని మాపక శాఖ, తూనికలు,కొలతలు శాఖ,పోలీస్, సంబంధిత అధికారులతో ముందస్తుకార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2025,26 వానాకాలం సీజన్ పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్న దృష్ట్యా పత్తి కొనుగోలు కు జిన్నింగ్ మిల్లులో అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో పత్తి కొనుగోలుకు నాలుగు జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేయనున్నట్లు, మహబూబ్ నగర్‌లో ఒకటి, జడ్చర్లలో మూడు జిన్నింగ్ మిల్లులు నోటిఫై చేయనున్నట్లు మార్కెటింగ్, సిసిఐ అధికారులు వివరించారు. సిసిఐఈ సంవత్సరం నుండి కొత్తగా కిసాన్ కపాస్ అప్ ప్రారంభించారని,ఇట్టి అప్ ద్వారా రైతులు వారి యొక్క పంట ఉత్పత్తి ని నమోదు చేసుకోవడం తో పాటు మిల్లు దగ్గర రైతులకు అవగాహన కలిగించాలని కలెక్టర్ కోరారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి క్రాప్ బుకింగ్ సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పత్తి రైతులు తమ యొక్క పంటను దళారులకు అమ్ముకోకుండా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వారి కొనుగోలు కేంద్రాలలో మాత్రమే అమ్ముకొని వానాకాలం సీజన్ కు పత్తి మద్దతు ధర 8110/ పొందాలని అన్నారుజిల్లాలో 80,531 ఎకరాల్లో పత్తి సాగు కాగా 7,83,170 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. సి.సి.ఐ అధికారులు తగినంత సిబ్బందిని జిన్నింగ్ మిల్లులు వద్ద నియమించాలని, రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని, అతి తొందరలో సిసిఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలీస్ శాఖ పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద ఎటువంటి సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డా.ఏనుగు నరసింహ రెడ్డి,అదనపు ఎస్.పి.రత్నం,డి.ఎస్.పి.వెంకటేశ్వర్లు, జిల్లా మార్కెటింగ్ అధికారిని బాలమణి,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సిసిఐ అధికారులు, తూనికలు కొలతల శాఖ అధికారి రవీందర్, జిన్నింగ్ మిల్లులు నిర్వాహకులు పాల్గొన్నారు.



## కార్యాలయాల వద్దే నిద్ర..

**ఆత్మకూర్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** ఆత్మకూర్ సబ్ డివిజన్ పరిధిలో యూరియా కష్టాలు తీరడం లేదు. నెల రోజులుగా ఉమ్మడి ఆత్మకూరు మండలం రైతులకు యూరియా దొరకక ఇక్కట్లు పడుతున్నప్పటికీ అటు ప్రభుత్వాధికారులుగాని ఇటు ప్రజాప్రతినిధులు కానీ కనీస చర్యలు చేపట్టకపోవడంతో గమనార్హం. గత 15 రోజులుగా ఆత్మకూర్ పిఎసిఎస్ కార్యాలయానికి రోజు విడిచి రోజు 300బస్తాల యూరియా వస్తున్నప్పటికీ పంపిణీలో మాత్రం ఏ మాత్రం రైతులకు సరిపోకపోవడం చేత రైతులు గడచిన రెండు రోజులుగా ఆత్మకూరులోని పిఎసిఎస్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తూ నిద్రకు ఉపక్రమించడం చర్చనీయాంశమైంది. గత రెండు రోజుల క్రితం పట్టణంలోని ప్రైవేటు ఎరువుల డీలర్లకు ప్రభుత్వం యూరియా సరఫరా చేసినప్పటికీ ఎరువుల డీలర్లు మాత్రం కేవలం యూరియా మాత్రమే విక్రయించకుండా యూరియా వెంబడి గుళికలు, ఫర్టిలైజర్స్ కొనుగోలు చేస్తేనే యూరియా విక్రయిస్తామంటూ షరతులు విధించడంతో రైతులు విధిలేని పరిస్థితిలో పిఎసిఎస్‌కు బారులుతీరుతున్నారు.



## పోలీస్ పహారాలో..

**చిన్న చింతకుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** యూరియా కష్టాలు ఎప్పుడు తీరుతాయని రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల దుకాణం ముందు యూరియా కోసం రైతన్నలు బారులు తీరి నిల్చున్నారు. గ్రోమోర్ దుకాణానికి 450 బస్తాల యూరియా రాగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు యూరియా కోసం రావడంతో పోలీసులు రైతులను క్యూ లైన్ లో ఉంచి ఒక్కొక్కరికి టోకెన్ ద్వారా రెండు బస్తాల యూరియాను అందజేశారు. మండలంలో సింగిల్ విండో, ఆగ్రో రైతు కేంద్రాలు, గ్రోమోర్, ఎరువుల దుకాణాల కు యూరియా వస్తున్నా తమ పంటలకు సరిపడా యూరియా రావడంలేదని రైతన్నలు చర్చించుకుంటున్నారు.

## రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి

**రోడ్డు పక్కన ఆక్రమణ చేసిన యజమానులకు నోటీస్ జారీ చేసి అక్రమ నిర్మాణాలు తొలగించాలి : జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



అధికారులతో సమావేశమైన కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** పట్టణంలోని పెబ్బేరు, పానగల్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి. మున్సిపాలిటీలలో ఇప్పటికే మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వర గా పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు.వనపర్తి పట్టణం నుండి పెబ్బేరు పానగల్ వెళ్లవలసిన రోడ్డు విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకో వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించా రు. శుక్రవారం కలెక్టర్ తన చాంబర్లో మున్సిపా లిటీ, రోడ్లు భవనాలు, పబ్లిక్ హెల్త్ అధికారుల తో రోడ్డు విస్తరణ పనులు, ఆయా మున్సిపాలి టీలలో పబ్లిక్ హెల్త్ ద్వారా పూర్తి చేయాల్సి న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న కుటుంబాలలో ఇప్పటికే 23 కుటుంబాలకు. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మిగిలిన అర్హులైన వారికి టిడిఆర్ కింద లబ్ధి చేకూర్చడం జరుగుతుందని అందువల్ల రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించే ప్రక్రియ మొదలు పెట్టాలని కమిషనర్ ను ఆదేశించారు. ఆక్రమణ చేసిన యజమానులకు నోటీస్ జారీ చేసి అక్రమ నిర్మా ణాలు తొలగించాలని సూచించారు. పాన్‌గల్, పెబ్బేరు రోడ్డు విస్తరణకు సంబంధించి రోడ్డు పై ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు మార్చే ప్రక్రియ మొదలు పెట్టాలని అవసరమైన నిధులు బదలాయించాలని కమిషనర్‌ను ఆదేశించారు. నిర్దేశించిన అలైన్మెంట్ ప్రకారం బిటి రోడ్డు వేసే ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని రోడ్లు భవనాల శాఖ ఇంజనీరును ఆదేశించారు. పబ్లిక్ హెల్త్ పై సమీక్ష నిర్వహి స్తూ ఇప్పటికే టి.యు.ఎఫ్.ఐ.డి.సి నిధుల ద్వారా వనపర్తి జిల్లాలోని ఆయా మున్సిపా లిటీలలో మంజూరు అయిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ కార్యనిర్వహక ఇంజనీరును ఆదేశించారు. డ్రైన్, సెంటర్ లైట్, మినీ ట్యాంక్ బండ్, పార్కు, ఓపెన్ జిమ్, సమీకృత మార్కెట్ తదితర అభివృద్ధి పనులను నిర్ణిత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు విస్తరణ సందర్భంగా పబ్లిక్ హెల్త్, రోడ్లు భవనాల శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, రోడ్డు వేశాక పబ్లిక్ హెల్త్, మున్సిపాలిటీ వారు రోడ్డు ను తవ్వే చర్యలు ఉండకూడదని సూచించారు. పబ్లిక్ హెల్త్ కార్యనిర్వాహక ఇంజనీరు విజయ భాస్కర్ రెడ్డి, డిఈ పబ్లిక్ హెల్త్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రోడ్లు భవనాల ఇంజనీర్లు తదితరులు సమీక్షలో పాల్గొన్నారు.

## ప్రమాదంపై పట్టింపేది..?



జడ్చర్ల సరస్వతీ నగర్‌లో ఇటీవలే ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్‌కు గురై బాలుడు మృతిచెందిన సంగతి తెలిసిందే. పట్టణంలో అన్ని ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కంచె ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆదేశించారు. అయినా క్షేత్ర స్థాయిలో పట్టింపులేదు. ఒకటి రెండు చోట్ల కంచె ఏర్పాటు చేసి మమా అనిపించారు. గౌరీశంకర్ కాలనీలోని కంచె లేని ఓ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద చిన్నారులు ఆడుకుంటున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ కావడం ఆందోళనలకు గురి చేస్తున్నది. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధుల్లో చలనం లేకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

- జడ్చర్ల, సెప్టెంబరు12, ప్రభాతవార్త





హాజరైన విద్యార్థులు, మాట్లాడుతున్న కలెక్టర్(ఇన్‌సెట్లో)

## విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**గద్వాల టౌన్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** విద్యార్థులు చదివే చదువు ను బలవంతంగా కాకుండా,ఇష్టంగా చదివి భవిష్యత్తుకు బంగారు బాట లు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 10వ తరగతి విద్యార్థు లకు లక్ష్య నిర్దేశము, జీవన నైపుణ్యాలపై ప్రేరణ తరగతులను సైకాల జిస్ట్ మరియు మోటివేటర్‌తో ప్రత్యేక తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, చదువుకు సమస్యలు అడ్డుకాకూడదని, సమస్యలన్నింటిని పక్కనపెట్టి కష్టమైనా ఇష్టంగా చదివి విజయం

-మిగతా4లో..

## భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా మిలాద్ జూలూస్

- ప్రవక్త ప్రవచనాలతో భక్తితో సాగిన ర్యాలీ
- మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలతో సాగిన జూలూస్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ముస్లింలు భారీ ర్యాలీ నిర్వహించారు. జామ మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమం జిల్లా కేంద్రంలోని జామా మస్జిద్ నుంచి భక్తిశ్రద్ధల మధ్యపిల్లలు, యువకులు, పెద్దలు జెండాలను చేతబట్టి ప్రవక్త ప్రవచనాలతో భక్తితో ర్యాలీగా ముందుకు సాగారు. పట్టణంలోని ప్రధాన రహదా రుల గుండా మహమ్మద్ ప్రవక్త ప్రవచనాలను భక్తితో ఆలపిస్తూ నిర్వ హించిన ర్యాలీ ఎంతగానో ఆకట్టుకుంది. అనంతరం వక్ఫ్ కాంప్లెక్స్ వద్దా జెండా ఆవిష్కరణ ప్రత్యేక ఫాతిహాలు, ప్రవక్త ప్రవచనాలు, ఖసీదే బుర్దా షరీఫ్, నాత్ ఏ పాక్ ప్రవచనాలతో కార్యక్రమం భక్తితో సాగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘాల పెద్దలు, ముస్లిం సంఘాల బాధ్యులు, పెద్ద సంఖ్యలో యువకులు, చిన్నారులు పాల్గొన్నారు. మీలాడున్నబి ర్యాలీ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



నాగర్‌కర్నూల్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

## ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం హన్వాడ మండలం వేపూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారురాలు పావనితో మాట్లాడారు. ఎన్ని చదరపు అడుగులలో నిర్మాణం చేసుకున్నారు? "540 చదరపు అడుగులలో మేడం అని పావని కలెక్టర్ కు తెలిపారు." దశలవారీగా నిర్మాణం ననుసరించి అకౌంట్లో డబ్బులు జమ అయినవా? "ఇప్పటివరకు రెండు విడతల్లో డబ్బులు వచ్చాయి మేడం" అని పావని తెలిపింది. పావని కుటుంబ సభ్యులు,పిల్లల వివరాలు అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారురాలు పావని మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ముందు గుడిసెలో నివసించినట్లు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా గ్రామానికి మొత్తం ఎన్ని ఇండ్లు మంజూరు అయ్యాయి, గ్రౌండింగ్ అయినవి, కానివి తదితర వివరాలను పంచాయతీ కార్యదర్శి, గృహ నిర్మాణ శాఖ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు గ్రౌండింగ్ చేయని ఇండ్లను త్వరగా నిర్మాణం ప్రారంభించేలా చూడాలని ఇందిరమ్మ కమిటీ మెంబర్స్, పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. అనంతరం గ్రామంలో ఆయుష్ ఆరోగ్య మందిరాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఓపి వివరాలు తెలుసుకుని కేంద్రం చుట్టూ చెత్తచెదారం గమనించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామం మొత్తం క్లీన్‌గా లేదని, చెత్త తొలగించి పరిశుభ్రంగా ఉంచాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామంలో పారిశుధ్యం లేకుంటే డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వ్యాపిస్తాయని పంచాయతీ సెక్రెటరీ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్‌లో లైవ్‌స్టాక్ అసిస్టెంట్ విధులకు సరిగా రావడం లేదు మాకు చాలా ఇబ్బందిగా ఉంది అని గ్రామస్థులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. వెటర్నరీ సబ్ సెంటర్ కు వెళ్ళిన కలెక్టర్ లైవ్ స్టాక్ అసిస్టెంట్ నరేష్ విధులకు గైర్హాజర్ అయ్యారని తెలుసుకున్నారు. జిల్లా వెటర్నరీ అధికారితో కలెక్టర్ ఫోన్‌లో మాట్లాడి నరేష్ కు షోకాజ్ నోటీస్ జారీ చేయాలని ఆదేశించారు. వెటర్నరీ సబ్ సెంటర్ ముందు వేసిన మట్టిని లెవలింగ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**గ్రామంలో అపరిశుభ్రతపై సీరియస్**

**సమాచారం లేకుండా గైర్హాజరైన్ వెటర్నరీ లైవ్ స్టాక్ అసిస్టెంట్‌కు షోకాజ్ నోటీస్...**

**వేపూరు గ్రామంలో కలెక్టర్ విజయేందిర బోయి పర్యటన**

## స్కూల్ వ్యాన్ బోల్తా..

తప్పిన ప్రమాదం

బస్సులో 20మంది విద్యార్థులు

అలంపూర్ మండలంలో ఘటన

4



## 'మన ప్రజాపాలన ప్రగతి వైపునకు తెలంగాణ పయనం'

- పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి
- పాల్గొన్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి
- సీఎంకు అంకితమిచ్చిన రచయిత ముచ్చర్ల దినకర్

4



## ప్రైవేట్ పాఠశాలల ముమ్మర తనిఖీలు

**ఎంఈఓలతో కూడిన ఫైర్,మున్సిపల్‌శాఖల బృందం**



భూత్పూర్ పట్టణంలోని ఓ ప్రైవేట్ పాఠశాలను తనిఖీ చేస్తున్న ఎంఈఓ బృందం

**భూత్పూర్,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :** డీఈఓ ఆదేశాల మేరకు ఆయా మండలాల్లో ఎంఈఓలతో ఫైర్,మున్సిపల్‌శాఖ అధికారుల బృందం గడిచిన రెండ్రోజులుగా మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్ని బృందం సభ్యులు ముమ్మరంగా తనిఖీ చేస్తున్నారు.పాఠశాలల సొసైటీల రిజిస్ట్రేషన్,స్కూల్ రికగ్నిషన్,పాఠశాలల ఫర్నీచర్,నీటివసతి, టాయిలెటరీస్,ఫిజికల్ స్ట్రక్చర్,పాఠశాలల స్టైంత్ పర్టికులర్స్ ,టీచింగ్ స్టాఫ్,నాన్‌టీచింగ్ స్టాఫ్ పర్టికులర్స్ పత్రాలను విధిగా ఎంఈఓ, ఫైర్ సేఫ్టీ అధికారులు,మున్సిపల్ అధికారులు తనిఖీ చేస్తున్నారు.ఇందులో భాగంగానే శుక్రవారం బీసీ కాలనీలోని ఠాగూర్ మెమోరియల్ స్కూల్,సాహితీ స్కూల్,కాకతీయ టెక్నో స్కూల్,న్యూ ఎరా హైస్కూల్,వివేకానంద విద్యాలయం తదితర పాఠశాలల్ని ఎంఈఓ ఉషారాణి తన బృందంతో తనిఖీ నిర్వహించారు.

## కొంకనివానిలో పారిశుద్ధ పనులు చేపట్టాలి

**అమరచింత సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** అమరచింత మండలంలోని కొంకనువాని పల్లె గ్రామంలో అధికారులు వెంటనే పారిశుద్ధ పనులు చేపట్టాలని ఏఐవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐవైఎఫ్ బృందం గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కురుస్తున్న సందర్భంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎండీ కుతుబ్ మాట్లాడుతూ, గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టకపోవడం వల్ల ప్రజలు మలేరియా, టైఫాడ్, డెంగీ విష జ్వరాలతో బాధపడుతున్నారని గ్రామంలో డెంగ్యూ కేసు నమోదైన అధికారులు రోడ్లు, డ్రైనేజీలు బురదగా ఉన్నాయని వెంటనే అధికారులు డ్రైనేజీలను శుభ్రపరచాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో విష జ్వరాలతో బాధపడుతున్నారని వెంటనే వైద్య బృందం గ్రామంలో పర్యటించి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామంలో పారిశుద్ధ పనులు చేపట్టకపోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతామని ఆయన హెచ్చరించారు. కురుమూర్తి, అంజి, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా కేంద్రాలలో రైతులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకోవాలి



వ్యవసాయ శాఖ అధికారితో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ

**అయిజ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఉన్న వ్యవసాయ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన యూరియా సరఫరా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్పీ రైతులకు యూరియ కోసం ఇస్తున్న టోకెన్స్ విధానాన్ని పరిశీలించారు. రైతులకు సరఫరా చేస్తున్న యూరియా సంబందించిన వివరాలను మండల వ్యవసాయశాఖఅధికారి జనార్ధన్ ఎస్పీకి వివరించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గోదాంలలో నిల్వఉంచిన ఎరువులను కచ్చితంగా ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా మాత్రమే పంపిణీచేయాలని యూరియాకోసం రైతులు ఇబ్బందిపడకుండా చూడాలని,రైతుల అవసరాలను దృష్టిలోపెట్టుకొని యూరియాను సకాలంలో అందించాలన్నారు.రైతులకు ఎరువులు సమయానికి అందేలా చూడాలని అక్కడి అధికారులకు ఆదేశించడం జరిగింది.కార్యక్రమంలో శాంతినగర్ సిఐ టాటాబాబు,అయిజ టౌన్ ఎస్సైలు పి. శ్రీనివాసరావు, తరుణ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి జనార్ధన్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**అమరచింత సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అమరచింత మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ కోరారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో 2 వార్డులో డ్రై డే ఫ్రైడే నిర్వహించారు. కొత్త తాండ దగ్గర ఉన్న వాటర్ ట్యాంక్ ను శుభ్రపరిచారు. రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కలను సిబ్బంది తొలగించి బ్లీచింగ్ పౌడర్ చల్లారు. అధికారులు, మున్సిపల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ ఆయా ఇంటి దగ్గర డ్రమ్ములలో ఉన్న నీటి నిలువను తొలగించారు. అలాగే తడి చెత్త పొడి చెత్త వేరుచేసి మున్సిపల్ వాహనంలో వెయ్యాలని మున్సిపల్ కమిషనర్ నాగరాజు ప్రజలను కోరారు. అమరచింత కొత్త తాండ దగ్గర ఉన్న ఎస్సీ హాస్టల్ ను శుభ్రపరచి పరిసర ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లారు. ప్రజలు ఎలాంటి రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సమైక్య సంఘాలను బలోపేతం చేయాలి

**రివ్యూ సమావేశంలో డిపిఎం రామ్మూర్తి**

**నవాబుపేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** సమైక్య సంఘాలు గ్రామాలలో బలోపేతం చేయాలని జిల్లా డిపి అధికారి రామ్మూర్తి ఎపిఎం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఐకెపి సమావేశ హాల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న మహిళా శక్తి ప్రోగ్రాంలో భాగంగా నూతన మహిళా సంఘాలు దివ్యాంగులు, వృద్ధుల సంఘాలు కిశోర బాలికలు సంఘాలు ఏర్పాటు చేయుట కొరకు గ్రామ సంఘం ఓబీలకు, వివోఏలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతి గ్రామంలో సంఘంలో లేని మహిళ సభ్యులని గుర్తించి మహిళా సంఘాలు ఏర్పాటు చేయుట దివ్యాంగులను గుర్తించి దివ్యాంగుల సంఘాలు చేయుట 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులను గుర్తించి వృద్ధాప్య సంఘాలను ఏర్పాటు మరియు15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాలలోపు కిశోర బాలికలను గుర్తించి కిషోర్ బాలికల సంఘాలు ఏర్పాటు చేయుటకు సంఘాలను గుర్తింపు చేసి సంఘాలను తయారు చేసి,బ్యాంకులో ఖాతాలు తెరిపించి సెర్ప్ వెబుసైట్లో నాలుగు రకాల సంఘాలను నమోదు చేయాలని డిపిఓ రామ్మూర్తి ఏపీఎం శ్రీహరి గ్రామాల గ్రామ సంఘ అధ్యక్షురాలు కార్యదర్శి కోశాధికారి వివోఏ లకు అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో డిపిఎం ఎస్.రామ్మూర్తి మండల మహిళా సమాఖ్య ఏపిఎం శ్రీహరి అధ్యక్షులు అనిత కార్యదర్శి జ్యోతి, సీసీలు ఎన్.బాలరాజ్, వి.రామాంజనేయులు, కాంచనమాల, రమాదేవి, స్వర్ణలత, లక్ష్మయ్య, ఎమ్మెమ్మెస్ అకౌంటెంట్, వివోఏలు పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలి



విద్యార్థులకు పాఠాలు చెపుతున్న స్పెషల్ ఆఫీసర్

**అమరచింత సెప్టెంబర్ 12. ప్రభాతవార్త:** కేజీబీవీలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం ఇవ్వాలని అమరచింత మండల స్పెషల్ ఆఫీసర్, ఎండి. అఫ్జల్ దిన్ అన్నారు. శుక్రవారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె శివారులోని కేజీబీవీ పాఠశాలను సందర్శించారు. అలాగే విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కేజీబీవీ పాఠశాల వంట గదిని పరిశీలించారు. కేజీబీవీ పాఠశాలలో పరిశుభ్రతను పాటించాలని ఆయన సిబ్బందిని కోరారు. విద్యార్థులకు చదువుతోపా టు క్రమశిక్షణ అలవర్చుకోవాలని విద్యార్థులను కోరారు.కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు బోధన గురించి అడిగి తెలుసుకున్నారు.స్పెషల్ ఆఫీసర్,మండల ఎంపీ ఓ నరసింహయ్య విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందంతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## అలంపూర్ నుండి హైదరాబాద్ బస్సును ప్రారంభించిన రైతు సంఘం అధ్యక్షుడు

**అలంపూర్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి పుణ్యక్షేత్రాలైన అల్లంపూర్ నుండి హైదరాబాద్ కు శుక్రవారం రోజు గద్వాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును అలంపూర్ రైతు సంఘం అధ్యక్షుడు వెంకటనారాయణ రెడ్డి ప్రారంభించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత అలంపూర్ లోని ఉన్న పుణ్యక్షేత్రమైన జోగులాంబ అమ్మవారి ప్రాంతం నుండి హైదరాబాదుకు ప్రారంభించడం చాలా సంతోషకరమని ఆలంపూర్ పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నిత్యం వివిధ ప్రాంతాలు, రాష్ట్రాల, నుండి వేలాది మంది భక్తులు జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలకు దర్శనానికై వస్తుంటారని, భక్తులను మరియు ప్రయాణికులను దృష్టిలో పెట్టుకొని, అలంపూర్ నుండి హైదరాబాదుకు బస్సును ఏర్పాటు జరిగిందని డిపో మేనేజర్ తెలిపారు. ప్రతిరోజు ఉదయం 7:15 నిమిషాలకు అలంపూర్ లో ప్రారంభమై మధ్యాహ్నం 12.15నిమిషాలకు హైదరాబాదుకు చేరుకుంటుందని అక్కడినుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు హైదరాబాదు నుండి బయలుదేరి సాయంకాలం అలంపూర్కు ఆరు గంటల 6.30 నిమిషాలకు చేరుకుంటుందని తెలిపారు. అలంపూర్ నుండి హైదరాబాదుకు గద్వాల డిపో బస్సు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమని అలంపూర్ ప్రజలు ఆర్టీసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతిరోజు కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలంపూర్ ప్రజలు కోరారు.

# నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేపట్టాలి

**మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు**

**త్వరితగతిన చర్యలు చేపట్టాలి**

**డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి కలెక్టర్**



మర్రికుంట చెరువును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



డిజిటల్ లైబ్రరీ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ మర్రికుంట చెరువు బండ్ ను సందర్శించి అక్కడ నుంచి నీటి ప్రవాహ మార్గాలను, పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, అధికారులతో మాట్లాడి కాల్వ ప్రవహించే మార్గాన్ని పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా మర్రికుంట చెరువు నుంచి నీరు సజావుగా వెళ్లేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా కాలువ నిర్మాణం చేపట్టాలని సూచించారు. రానున్న రోజుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పనులను వేగవంతం చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.

**డిజిటల్ లైబ్రరీ సేవలను వినియోగించుకోవాలి : కలెక్టర్**

జిల్లాలోని నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం జిల్లా గ్రంథాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్ గ్రంథాలయానికి వచ్చిన పాఠకులకు పలు సూచనలు చేశారు. డిజిటల్ గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న సేవల గురించి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ గ్రంథాలయం ద్వారా పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యే అభ్యర్థులకు కావాల్సిన అన్ని రకాల సమాచారం, దినపత్రికలు, ఆన్లైన్ క్లాసులు అందుబాటులో ఉన్నాయని వీటిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జిల్లా గ్రంథాలయం భవనం మొదటి అంతస్తు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. భవన నిర్మాణ విషయం లో అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,లీడ్‌బ్యాంకుమేనేజర్ శివప్రసాద్,సాయి, ఇంజనీరింగ్ అధికారులు,స్థానికులు,తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## పార్టీకే జీవితం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ ఏచూరి



సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

**అమరచింత సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** శాస్త్రీయ సోషల్యూజమే లక్ష్యంగా పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీకే జీవితం అంకితం చేసిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని సిపిఎం వనపర్తి జిల్లా కమిటీ సభ్యులు, బి వెంకటేష్, ఆర్ ఎన్ రమేష్ అన్నారు. శుక్రవారం అమరచింత మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కామ్రేడ్ సీతారామయ్య చూరి విద్యార్థి దశ నుండి నాయకత్వం వహించారని వారు అన్నారు. దేశంలో అనేక మతోన్మాద దాడులకు నిరసనగా దేశవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించిన మహోన్నత వ్యక్తి కామ్రేడ్ ఏచూరి అని వారు అన్నారు. ప్రపంచంలో అనేక దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ప్రభావం తగ్గిన భారతదేశంలో సిపిఎం మార్క్స్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసిన వ్యక్తి అని వారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో పేదలకు లక్షలాది ఎకరాలు పంచిన ఘనత కమ్యూనిస్టులకే దక్కిందని కామ్రేడ్ ఏచూరి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టులు కంకణ బద్దులై పని చేయాలని వారు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నరసింహ, చిన్న విష్ణు బాలస్వామి చిన్న నాగరాజ్ రాజు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సీతారాం ఏచూరికి ఘన నివాళి

**సీతారాం ఏచూరి ఆశయాలు సాధిస్తాం....**

**ఆత్మకూర్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** దివంగత కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి ఆశయ సాధన కోసం కమ్యూనిస్టు పార్టీలు కృతనిశ్చయంతో పనిచేస్తాయని ఆత్మకూరు మండల సిపిఎం నాయకులు ఎస్ రాజు అన్నారు. సీతారాం ఏచూరి వర్ధంతిని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చౌరస్తాలో సీతారామ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎమర్జెన్సీ విధించిన విపత్కర సమయంలో నాటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ని ఎదిరించి ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి సీతారామయ్య చౌరేని కొనియాడారు. సీతారామయ్య చూరి జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి యువత సమాజ మార్పు కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. జీవితమంతా పేదల పక్షాన పోరాడి నిరాడంబరడిగా జీవితాన్ని కొనసాగించిన సీతారాం ఏచూరి కమ్యూనిస్టు పార్టీ భారతదేశ చరిత్రలో విస్తరించేందుకు క్రియాశీల పాత్ర పోషించారని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అజయ్ బుచ్చన్న తదితరులతో పాటుగా పలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీ డబ్బులు వచ్చేనా..

**డబ్బుల కోసం కార్యాలయం చుట్టూ కూలీలు**



మండల కేంద్రంలో ఉపాధి హామీ కార్యాలయం

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు పని కల్పించేందుకు ఉపాధి హామీ పథకం ఎంతో దోహదపడుతుంది. అలాంటి ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన ఉపాధి కూలీలకు డబ్బులు రాక అవస్థలు పడుతున్నారు. గ్రామాల్లో నిరుపేదలైన కూలీలు ఉపాధిలో పనులు చేస్తే వారం వారం డబ్బులు వస్తాయని కూలీలు ఉపాధి పనులకు ఎక్కువ సంఖ్యలో వస్తారు కానీ సకాలంలో ఉపాధి కూలీ డబ్బులు రాకపోవడంతో నిరుపేదల కుటుంబాలలో అర్ధాకలితో జీవించాల్సిన దుస్థితి ఏర్పడిందని కూలీలు వాపోతున్నారు మండలంలో ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన ఇప్పటివరకు కూలి డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారు కూలీలు ఉపాధి కార్యాలయం మినీ బ్యాంకుల చుట్టూ కూలి డబ్బుల రసీదులను తీసుకొని వెళ్లిన ఇంకా డబ్బులు రాలేదని సమాధానం రావడంతో కూలీలు నిరాశతో వేను తిరుగుతున్నారు మండలంలో 18 గ్రామపంచాయతీలో సుమారు 2300 మంది కూలీలు ఉపాధి పనులు చేశారు వీరికి సుమారు 23 లక్షల కూలీ డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని అధికారులు తెలుపుతున్నారు. మే 22 నుంచి ఇప్పటివరకు పనులు చేసిన ఉపాధి కూలీలకు డబ్బులు రాలేదని ఉపాధి అధికారులు తెలిపారు అదే విధంగా ఉపాధి హామీ కార్యాలయంలో చేస్తున్న సిబ్బందికి రెండు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి జీతాలు రాలేదని సిబ్బంది తెలిపారు ఆయా ప్రభుత్వాలు ఉపాధి హామీల పని చేసిన కూలీ డబ్బులు వెంటనే మంజూరు చేయాలని ఉపాధి కూలీలు కోరుతున్నారు.



**పనులు చేసిన నివేదికను పంపాం..**

**నవీన్ కుమార్, ఏపీవో ఉపాధి హామీ పథకం, చిన్న చింతకుంట మండలం**

మే నెల 22 నుంచి ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీల మస్టర్లఆధారంగా డబ్బులకు సంబంధించి నివేదికను పై అధికారులకు పంపించడం జరిగింది. ప్రభుత్వం నుంచి కూలి డబ్బులు మంజూరు కాగానే ఆయా కూలీల ఖాతాలో జమవుతాయి.

## పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పి

**అయిజ,సెప్టెంబర్12,ప్రభాతవార్త:** పోలీస్‌స్టేషన్‌లోని పరిసరాలు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని,అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ 100కాల్స్‌కు వెంటనే స్పందించాలని జిల్లాఎస్పీ టి శ్రీనివాసరావు అయిజ ఎస్సై పి.శ్రీనివాసరావుని ఆదేశించారు.శుక్రవారం అయిజ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్‌ను,స్టేషన్ పరిసరాలను మరియు పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు.అందులో భాగంగా సిబ్బంది యొక్క ప్రాపర్ యూనిఫామ్ మెంటేనెన్స్‌ను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను, ఆవరణలో వాహనాలపార్కింగ్ ప్రదేశాలు.రిసెప్షన్,స్టేషన్ రైటర్, టెక్ టీమ్,ఎస్‌హెచ్‌వో, మెన్‌రెస్ట్‌రూమ్,లాక్ అప్ రూమ్‌ను పరిశీలించారు. స్టేషన్‌లో రోజువారీగా నిర్వహిస్తున్న జనరల్‌డైరీ,బీట్‌డ్యూటీబుక్స్ ,సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు,వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు.పోలీస్‌స్టేషన్ నుండి రోజుఎన్నిబ్లూకోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎక్కడెక్కడ,ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు.విస్తృతంగా డ్రంక్‌అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నియంత్రించాలని అన్నారు, డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 247 గస్తీ నిర్వహించాలని,సిబ్బంది తమకు కేటాయించిన కాలనీలలో పూర్తిసమాచారం సిబ్బంది అందరిదగ్గర ఉండాలని,తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,ఆన్లైన్‌మోసాలపై,మూడనమ్మకాలు,బాల్యవివాహాలపై అవగాహన కల్పించాలని,ప్రజలకు ఎప్పుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. కార్యక్రమంలో సిఐ టాటాబాబు,ఎస్సై 1 పి. శ్రీనివాసరావు, ఎస్సై 2 తరుణ్ కుమార్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలి

**ఆత్మకూర్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను తక్షణమే పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ శశిధర్ ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా తదితరులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం రోజు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల లబ్ధిదారుల అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను సత్వరమే పూర్తి చేసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఎందుకు సంబంధించి ఆన్లైన్ ద్వారా తక్కువ ధరకే ఇసుక మరియు సిమెంటు కూడా లభిస్తున్న నేపథ్యంలో రెండు మూడు నెలల్లోగా ఇంటి నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు లబ్ధిదారులు ప్రయత్నించాలని వారు కోరారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లగొండ శ్రీనివాసులు తదితరులతో పాటుగా మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మెగా జాబ్ మేళా

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** హెచ్‌సిఎల్ టెక్నాలజీ ఆధ్వర్యంలో మన మహబూబ్ నగర్ జిల్లాలో ఐటి సాఫ్ట్‌వేర్ రంగంలో నిర్వహిస్తున్న టెక్ బీ కార్యక్రమం కోసం 2024,2025 విద్యా సంవత్సరంలో ఎంపీసీ మరియు బైపీసీ, సిఇసి, హెచ్‌ఈసి , ఒకేషనల్ లో పూర్తి చెసి మార్క్స్ మొత్తం 75 శాతం ఉన్న విద్యార్థులకు ఈ నెల సెప్టెంబర్ 13న ప్రభుత్వం బాలుర జూనియర్ కళాశాల మహబూబ్‌నగం ‾లో మెగా జాబ్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్మీడియేట్ అధికారి కౌసర్ జహన్ తెలిపారు. అర్హులైన విద్యార్థులు 1)పదో తరగతి మెమో 2)ఇంటర్ మార్క్ షీట్ 3)ఆధార్ కార్డ్ జిరాక్స్ ఫోటో, ఆండ్రాయిడ్ ఫోన్‌తో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు సెల్ నంబర్ 8317638406, 7981834205లో సంప్రదించాలని సూచించారు.

## నిర్మాణం వేగవంతం చేయాలి

**మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణాన్ని**

**పరిశీలించిన జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్, కమిషనర్**



భవన నిర్మాణాన్ని పరిశీలిస్తున్న చైర్ పర్సన్ , కమిషనర్

**జడ్చర్ల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ నూతన భవన నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కమిషనర్ లక్ష్మారెడ్డితో కలిసి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను నాణ్యతగా వేగవంతంగా చేపట్టాలని సూచించారు. అనంతరం 16వ వార్డ్‌లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని పరిశీలించారు. వర్షాకాలం కావున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి నీరు ఇంట్లో నిల్వ ఉండకుండా చూసుకోవాలని, లార్వా అభివృద్ధి చెంది వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నది అని ప్రజలకు అవగాహన కల్పించారు. వారి వెంట ఈఈ విజయ భాస్కర్ రెడ్డి , కౌన్సిలర్లు సతీష్ కుమార్, సుంకసారి రమేష్, లత, వెంకటేష్, నాగరాజు, నర్సింలు నాయకులు ఉన్నారు.

## ఏచూరి ఆశయాలను కొనసాగిస్తాం



బిజినేపల్లిలో నివాళులర్పిస్తున్న నాయకులు

**బిజినేపల్లి,సెప్టెంబరు12 ప్రభాతవార్త:** సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గుంపల్లి అశోక్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏచూరి చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అంతర్జాతీయంగా జాతీయంగా కమ్యూనిస్టు విలువలను కమ్యూనిస్టుల గొప్పతనాన్ని తెలియజేసేందుకు తన వంతు కృషి చేశారని అన్నారు. విద్యార్థి నాయకుడిగా ఇందిరా గాంధీ యొక్క ఎమర్జెన్సీలో ఆమె పై చేసిన పోరాటం జేఎన్‌యు అధ్యక్షురాలుగా రాజీనామా చేసేంతవరకు విడిచిపెట్టలేదని అన్నారు. యూపీఏ, ఇండియా కూటమి ఏర్పాటులో కీలక పాత్ర పోషించాడని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ అనిస్థితిలో ఏచూరి లేకపోవడం తీరని లోటని అన్నారు. ప్రజా సమస్యలపై పాసిస్తూ విధానాలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించినప్పుడే ఏచూరికి ఘనమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కేశ చంద్రశేఖర్ మల్లేష్, సంతోష్, మల్లేష్, రమేష్, మహమూద్, శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సమస్యను పరిష్కరించాలి



నిరసన తెలుపుతున్న రైతులు

**ఊట్కూర్,సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నిడుగుర్తిగ్రామంలో తెలంగాణ రైతు సంఘం సిపిఎం పార్టీ పిలుపులో భాగంగా యూరియా సమస్యను కొరతను నిరసిస్తూ ప్లేకార్డ్లతో ప్రదర్శించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం నానో యూరియాను ప్రమోట్ చేయాలని గ్రాన్యుల్స్ యూరియాకు బడ్జెట్ తగ్గించి కొరతకు కారణమైందని ఒక స్మార్ట్‌గా యూరియాను తగ్గించడంతో తెలంగాణ రైతాంగమే కాక దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే యూరియా సరఫరా కొరకు కేంద్రం చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్ చేశారు. రైతు సంఘం మండల నాయకులు జోగుశంకర్,మాలఅంజప్ప సిపిఎం గ్రామనాయకులు, రైతులు బొంబాయి వెంకటప్ప, కురువ సిద్ధప్ప, రామ్ రాజ్, కురుమప్ప, శివ, జోగు నరసప్ప, నరసింహ పాల్గొన్నారు.

# పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్‌కు పితృవియోగం

-పరామర్శించిన ఎమ్మెల్యే, పలువురు నేతలు



బాలాజీసింగ్‌ను పరామర్శిస్తున్న దృశ్యం పాడెమోస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** పొల్యూషన్ బోర్డ్ సభ్యులు ఠాకూర్ బాలాజీ సింగ్ తండ్రి రతన్‌సింగ్ శుక్రవారం ఉదయంఅనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి కల్వకుర్తిలో వారి నివాసానికి చేరుకొని మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాలాజీ సింగ్‌ను, అతని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.ఆయనతోపాటు మాజీ మంత్రి జే చిత్తరంజన్‌దాస్, చారకొండ వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సంజీవ్ యాదవ్ స్థానిక,ఇతర మండలాలకు చెందిన నాయకులు పాల్గొని బాలాజీ సింగ్ ను కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాడె మోసి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## మునగాల పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం

**ఇటిక్యాల సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మునగాల ప్రభుత్వ పాఠశాలలో గ్రంథాలయాన్ని ఉమ్మడి మండ్లలఇటిక్యాల.ఎర్రవల్లి మండల విద్యాశాఖ అధికారులు వెంకటేశ్వర్లు.అమీర్ పాష శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యాశాఖ అధికారులు మాట్లాడుతూ... విద్యార్థులు లైబ్రరీ ని ఉపయోగించుకొని జ్ఞానాన్ని పొందాలని వివిధ రకాల కథల పుస్తకాలు. పిల్లలకు అందుబాటులో ఉన్నాయని బాగా చదువుకోవడం ద్వారా చదువు సామర్థ్యాన్ని పెంచేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు..ప్రతిరోజు ఒక పిరియడ్ ను ఒక తరగతికి కేటాయించి చదివే అలవాటుని పిల్లల్లో ప్రోత్సహించాలని అదేవిధంగా గ్రామంలో యువకులు, పెద్దలు తల్లిదండ్రుల సహాయంతో గ్రంథాలయంలో పుస్తకాలను సంఖ్యను పెంచుతూ అదే విధంగా గ్రామస్తుల సహకారంతో గ్రంథాలయాన్ని అభివృద్ధి చేశారా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసినటువంటి వెంకటేశ్వర్ రెడ్డి. ప్రభాకర్ స్కూల్ అసిస్టెంట్ ల్లు్ు ప్రమోషన్ పొందినందుకు వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదయ్ కిరణ్.. ఉపాధ్యాయులు యుటిఎఫ్ శాఖకు చెందిన తిమ్మప్ప.టిఆర్‌టిఎఫ్ రవికుమార్, ఎస్‌జిటిఎఫ్ వినోద్ కుమార్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లు మంజూరైన వారందరూ నిర్మాణం చేపట్టాలి

**ధన్వాడ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ధన్వాడ గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఇండ్లు మంజూరైన వారందరూ నిర్మాణం చేపట్టాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్. వెంకటేశ్వర రెడ్డి చిట్టెం మాధవ రెడ్డి పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాస్ రావ్ ఇందిరమ్మ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## శక్తి పీఠం చేస్తున్న గో సేవ అభినందనీయం

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నారాయణ పేట జిల్లా కేంద్రములో శ్రీ సంత్ మత మూల మహ సంస్థానం శక్తి పీఠం ఆధ్వర్యములో సురభి గోశాలను ఏర్పాటు చేయడం గోసేవ చేయడం అభినందనీయమని హరినారాయణ భట్టడ్ అన్నారు. శుక్రవారం గోశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ పేట చరిత్రలోనే జిల్లా కేంద్రములో మొట్ట మొదటి గోశాలను ఏర్పాటు చేసిన ఘనత శక్తి పీఠంకు దక్కిందని అన్నారు. శక్తి పీఠం సురభి గోశాలలో 60కి పైగా గోమాతల సేవ, సంరక్షణ కొనసాగుతున్నదని, గోశాల నిర్వహణ అంత సులువైన విషయము కాదనిఆయన అభిప్రాయపడ్డారు.మన ప్రాంతములో వెలిసిన గోశాల ను సంరక్షించుకో వలసిన బాధ్యత మనదరిపై ఉన్నదని అన్నారు. కార్యక్రమములో లయన్ బబిత సాకేత్ భట్టడ్, లయన్ ఆత్మారామ్ ఎడ్కే తదితరులు ఉన్నారు.

## ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి శ్రీకారం

**మక్తల్ టౌన్, సెప్టెంబరు 12ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలో బీసీ కాలనీలో నిర్మాణం చేసే శ్రీ ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి సిల్పీ పాండుకు శుక్రవారం మూడు లక్షల రూపాయల నగదును చెల్లించి గుడి నిర్మాణానికి విరాళం అందజేశారు. శ్రీ పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో గుడి నిర్మాణంపై అఖిలపక్ష నాయకులు చర్చించి త్వరగా గుడి నిర్మాణం పూర్తి చేయుటకు అందరుసహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు బి.కొండయ్య, లక్ష్మారెడ్డి, పి.నరసింహగౌడ్,రాజుల ఆసిరెడ్డి,మధుసూదన్‌రెడ్డి ,రాజశేఖర్‌రెడ్డి రంజిత్,రెడ్డి, నీలప్ప చిన్న హనుమంతు, కావలి వెంకటేశ్, సత్యనారాయణగౌడ్, వల్లంపల్లి లక్ష్మన్, జుట్లశంకర్ అంబదాస్, మిఠాయి, రమేష్, కథలప్ప, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**నారాయణ పేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** నేడు జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం లభిస్తుందని సీఐ శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నారాయణపేట సర్కిల్ పరిధిలో టౌన్ రూరల్ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకునేందుకు కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించార.ు నేడు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నారాయణపేట కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడనుంది. ఈ లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీకి అర్హమైన క్రిమినల్ కేసులు సివిల్ కేసులు భూ వివాదాలు వాహన ప్రమాద పరిహార కేసులు చిట్‌ఫండ్ కేసులు చెక్‌బౌన్స్ కేసులు వైవాహిక కేసులుతగాదాలు ట్రాఫిక్ కేసులు వంటిఅనేక సమస్యలకు ఇరువర్గాల సమ్మతితో సత్వర పరిష్కారం పొందవచ్చని సీఐ తెలిపారు. అన్ని కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని మరిన్ని వివరాలకు స్థానిక పోలీస్‌స్టేషన్ అధికారులను సంప్రదించవచ్చని ఆయన సూచించారు.

## ఎడివెళ్ళి పాఠశాలలో పచ్చదనం పండుగ

**ఊట్కూర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలం ఎడివెళ్ళి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఏక్ పెడ్ మా కే నామ్" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో విద్యార్థులు తమ తల్లులతో కలిసి ఒక్కొక్కరు ఒక మొక్కను నాటారు. ప్రతి మొక్కకు తమ తల్లుల పేర్లు పెట్టడం ద్వారా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లిప్రేమను స్మరించుకునే అద్భుతమైన సందర్భం అందరికీ గుర్తుండిపోయే అనుభూతిని కలిగించింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తల్లి ఇచ్చే స్నేహం, ప్రేమ,సురక్షణ ఎంత విలువైనదో ఒకమొక్కను సంరక్షించడం ద్వారా అర్థమవుతుందని వివరించారు.కార్యక్రమంలో విద్యార్థులు తల్లుల సహకారంతో మొక్కలు నాటి ఆనందాన్ని పంచుకున్నారు. తల్లి పిల్లల బంధం మరింత బలపడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణపై ఒక సంకల్పం పెరిగింది. విద్యార్థుల తల్లులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ఎల్‌ఓసి చెక్కులు అందజేత

**నర్వ, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నర్వ మండలంలోని జంగారెడ్డిపల్లి, కన్మనూర్ గ్రామాలకు చెందిన కాట్రావత్ సోనీ, భారతి,బద్దిపల్లి దేవేంద్రమ్మ, సతీష్ బద్దిపల్లి రంగమ్మ,బద్దిపల్లి అచ్యుతారెడ్డి కన్మనూర్ గ్రామానికి చెందిన సందాపురం భాగ్యమ్మ లు అనారోగ్యంతో బాధపడుతుండగా ఆపరేషన్ చికిత్స నిమిత్తం తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక,పాడి పరిశ్రమ, మత్స్యకార, క్రీడా యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి కృషితో ఎనిమిది లక్షల డెబ్భై తొమ్మిది వేల రూపాయల ఎల్‌వోసిని నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్ అందజే శారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఆపరేషన్లకు ఎక్కువ మొత్తంలో ఖర్చు అవుతుందని వైద్య బృందం తెలపడంతో మంత్రి వాకిటి శ్రీహరి కృషి వల్ల అందరికి కలిపి ఎనిమిది లక్షల డెబ్భై తొమ్మిది వేల రూపాయల ఎల్‌ఓసి లను రాష్ట్ర ప్రభుత్వం నుండి ఇప్పించినట్లు ఆయన తెలిపారు.ఎల్‌ఓసి పొందిన వారు మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డి కృష్ణా రెడ్డి,నర్వ ఎంపిడిఓ శ్రీనివాస్,పంచాయతీ కార్యదర్శి విష్ణు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,శ్రీనివాస్ రెడ్డి, యం.రవీందర్ రెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, ఇతర నర్వ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జంగం రెడ్డిపల్లి, కన్మనూరు గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ట్రస్మాచే ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**భూత్పూర్,సెప్టెంబర్ 12,ప్రభాతవార్త :** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) ఆధ్వర్యంలో శనివారంజిల్లా కేంద్రంలోని ఎస్‌ఎన్ గార్డెన్‌లో ఉత్తమ ఉపాధ్యాయులు, కరస్పాండెంట్లకు ప్రత్యేక అవార్డులు,సన్మాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.జిల్లా లోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తూ మేనేజ్‌మెంట్ ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులు,సామాజిక సేవయే పరమావధిగా భావిస్తూ సమర్థవంతంగా పాఠశాలల్ని నడిపిస్తున్న కరస్పాండెంట్లకు ట్రస్మా తరపున ప్రత్యేక అవార్డులు,సన్మానాలు శనివారం జిల్లా కేంద్రంలోని భూత్పూర్ రోడ్‌లో ఉన్నభగీరథి కాలనీ ఎఎస్‌ఎన్‌గార్డెన్‌లో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్,పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డిలు తెలిపారు.అవార్డులు, సన్మాన కార్యక్రమాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు మధుసూదన్,గౌరవాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిలు హాజరౌతున్నారని,జిల్లాలోని ట్రస్మాకుటుంబ సభ్యులైన ట్రస్మా అభిమానులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్షణ్,పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డిలు కోరారు.

# ఇంటర్మీడియట్ విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

◆ సులభ పద్ధతిలో ఫిజిక్స్,కెమిస్ట్రీ నేర్చుకునే విధంగా చర్యలు తీసుకోవాలి ◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న కలెక్టర్

**వనపర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాల్లో పట్టు సాధించే విధంగా, వారికి అర్థమయ్యేలా బోధించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కేంద్రం మర్రికుంట లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యా సంస్థను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు పాఠ్యంశాలు సులువుగా నేర్చుకునేందుకు ఏర్పాటు చేసిన ఏఐ క్లాసెస్ ను పరిశీలించారు.విద్యార్థులకు వేర్వేరు లాగిన్ సౌకర్యం ఇవ్వాలని, కంప్యూటర్లు,ఇంటర్నెట్ సహా అన్ని రకాల సౌకర్యాలు ఇబ్బందులు లేకుండాచూడాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. అనంతరం కలెక్టర్ ఇంటర్ విద్యార్థుల వీక్లీ పరీక్షల మార్కుల పట్టికను తెప్పించుకుని పరిశీలన చేశారు. విద్యార్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ విషయాల్లో బాగా వెనకబడి ఉన్నారని గుర్తించిన కలెక్టర్ అందుకు గల కారణాలపై ఆరా తీశారు. విద్యార్థులు సులభ పద్ధతిలో ఫిజిక్స్ కెమిస్ట్రీ నేర్చుకునే విధంగా చర్యలుతీసుకోవాలని అధ్యాపకులకు సూచించారు. విద్యార్థులు ఆయా విషయాల్లో మంచి ఫలితాలు సాధించేలా బోధన జరగాలని, మార్కులపై పర్యవేక్షించాలని సూచించారు.ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఒకసారి ఐఐటి హైదరాబాద్ టూర్ తీసుకువెళ్లాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులను కలిసిన కలెక్టర్ వారికి ఫిజిక్స్ లోని పలు అంశాలపై వారి సామర్థ్యాలను తెలుసుకునేందుకు ప్రశ్నలను అడిగారు. అనంతరం చురుగ్గా సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహుమతిగా ఇచ్చారు. బట్టి పట్టే విధానంలో కాకుండా ఫార్ములా ఆధారంగా విద్యార్థులు చదువు నేర్చుకునేలాప్రోత్సహించాలని అధ్యాపకులకుసూచించారు. ప్రిన్సిపల్ సరస్వతి, అధ్యాపకులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## అన్ని కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలి : కలెక్టర్



ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో జిల్లా కలెక్టర్ సమావేశం

**వనపర్తి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో అన్ని ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్, సిబ్బందితో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. జూనియర్ కళాశాలల పర్ఫామెన్స్ సహా పలు అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్నిప్రభుత్వ, ప్రైవేటుజూనియర్ కళాశాలల్లో విద్యార్థుల ఉత్తీర్ణత శాతం మెరుగుపడాలని ఆదేశించారు. కొన్ని ప్రభుత్వ ప్రైవేటు కాలేజీల్లో ఉత్తీర్ణత శాతం చాలా తక్కువగా ఉందని మెరుగుపరచాలని గట్టిగా చెప్పారు. అదేవిధంగాఅన్ని కళాశాలలో విద్యార్థుల హాజరు శాతం పెరగాలని సూచించారు. విద్యార్థుల గైర్హాజరు ఎక్కువ లేకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అధ్యాపకుల ఫేషియల్ అటెండెన్స్ కు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ఇక గత ఏడాదికి ఏడాదికి జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల సంఖ్యను పరిశీలించిన కలెక్టర్ మెరుగుపడాలని ఆదేశించారు. రాబోయే మరికొన్నిరోజుల్లో మరోసారి సమావేశంనిర్వహిస్తామని అప్పటిలోపువిద్యార్థులకు యుడైస్, అపార్ ఐడి క్రియేట్ నెంబర్ మెరుగుపడాలని ఆదేశించారు. గతంలో పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనుల మాదిరిగానే విద్యార్థుల తల్లిదండ్రులచే కమిటీల ద్వారా తీర్మానం చేసి కళాశాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు పనులు ముమ్మరం చేయాలన్నారు. ఆ దిశగా పనులు వేగవంతం చేసేందుకు ఈడబ్ల్యుఐడీసీ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి అంజయ్య, ఈడబ్ల్యుఐడీసీ డి ఈ వెంకటరెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియాను అందిస్తాం

**జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్**



నానో లిక్విడ్ యూరియాపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**ఇటిక్యాల సెప్టెంబర్12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా యూరియా బస్తాల ఎరువులను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అంతేకాక నానో లిక్విడ్ యూరియా ను కూడా ఉపయోగించి వాటి ద్వారా రైతులు ఫలితాలు పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సింగల్ గుండా సొసైటీని ఆయన తనిఖీ చేసి యూరియా పంపిణీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమయానుకూలంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి సక్రియనాయక్. మండల వ్యవసాయ అధికారి రవి కుమార్ లు వివరించారు.ఈ సందర్భంగా, రైతులకు నానో లిక్విడ్ యూరియా ఉపయోగాలు, పంటలలో కలిగే లాభాలు మరియు వినియోగం ద్వారా వ్యయభారం తగ్గడం,పంట ఉత్పాదకత పెరగడం, స్థిరమైన వ్యవసాయం సాధ్యమవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని, వ్యవసాయ శాఖ నుండి రైతులకు అవసరమైన మార్గదర్శకాలు, నాణ్యమైన రైతులకు అందించే సబ్సిడీ పనిముట్లు అందించేలా చూస్తామన్నారు. అంతేకాక కోదండపురం గ్రామంలోని అగ్రోరైతు సేవా కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్. మండల వ్యవసాయ అధికారి రవికుమార్‌తనిఖీ చేసి ఆగ్రోస్ సేవకేంద్రంలో ఉన్న స్టాక్ వివరాలు. రైతులకు అందించే ఎరువులు. ఫర్టిలైజర్ వంటి వాటికి అధిక ధరలకు అమ్మకుండాకచ్చితంగా రసీదులు ఇవ్వాలని యజమానిని ఆదేశించారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య**



సమస్యలు తెలుసుకుంటున్న లోకల్ బాడీ కలెక్టర్ యాదయ్య

**పెబ్బేరు, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** పెబ్బేరు మున్సిపాలిటీలో 2వ వార్డ్‌లో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే వెల్ఫేర్ స్కూల్‌ను సందర్శించి స్కూల్ ఆవరణలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,మధ్యాహ్న భోజనం, పాఠశాల పారిశుద్ధ్యం గురించి ప్రిన్సిపాల్ కవిత ద్వారా తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించరాదని,వెంటనే స్పందించాలని తెలియజేశారు. వంటగది, స్టాక్ చెక్ చేసి కూరగాయలు, బియ్యం, గుడ్లు ఇతర పదార్థాల నాణ్యతను పరిశీలించారు. 6 నుంచి 10వ తరగత విద్యార్థులకు పాఠాలు భోదించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మునిసిపల్ కమీషనర్ ఖాజా అరిఫుద్దీన్, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సూపర్‌వైజర్ నీలవేణి, వార్డ్ ఆఫీసర్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యోగేష్ కుమార్, జవాన్‌రాజు, స్కూల్ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్, గంజాయి, మద్యంను నిషేధించడంలో ప్రభుత్వం విఫలం

**పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సాయికుమార్**



వినతి పత్రం సమర్పిస్తున్న పిడిఎస్‌యు నాయకులు

**నారాయణపేట్ టౌన్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** డ్రగ్స్ , గంజాయి,మద్యంను నిషేధించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పిఓడబ్లు రాష్ట్ర సహకార దర్శి విజయలక్ష్మి పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు ఎస్. సాయికుమార్ ,పి.వై.ఎల్ జిల్లా నాయకులు కృష్ణ అన్నారు. రాష్టంలో డ్రగ్స్ ,గంజాయి ,మద్యంను నిషేధించాలని,పిఓడబ్ల్యు, పివైఎల్ ,పిడిఎస్ యు రాష్ట్ర కమిటీల పిలుపులో భాగంగా శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎక్సైజ్ శాఖ సీఐజిల్లా కమిటీల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్,గంజాయి, మద్యం మత్తు పదార్థాలు సేవిస్తూ జీవితాలను, కుటుంబాలను కోల్పోతున్నారని, డ్రగ్స్, గంజాయి, మద్యం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో ఏరులై పారుతున్నాయి. ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ కళాశాలలో విద్యార్థులు డ్రగ్స్, గంజాయిని వాడుతూ మతిస్థితం కొలిపోతు మద్యం మత్తులో పడి యువత అత్యాచారాలకు,దొంగతనాలకు పాలు పడుతున్న పరిస్థితి రాష్ట్రంలో ఉన్నదన్నారు.ప్రభుత్వ పాలకులు వెంటనే స్పందించి యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న డ్రగ్స్, గంజాయి, మత్తు పానియాల ఉత్పత్తి విక్రయాల నిర్మూలనలో పూర్తిగా ప్రభుత్వం విఫలమైందని, ప్రభుత్వాలు పట్టించుకోకపోతే ఇంకా విచ్చలవిడితనం పెరిగిపోయే పరిస్థితి తీవ్రమవుతుందని తక్షణమే ప్రభుత్వము చర్యలు చేపట్టి మద్యపానియాలను నిషేధించాలని డిమాండ్ చేశారు.తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రంను ఎక్సైజ్‌శాఖ సీఐఅనంతయ్య ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి సౌజన్య, జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి, నాయకులు సత్యమ్మ, మంజుల, పిడిఎస్‌యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా కోశాధికారి మహేష్ ,జిల్లా నాయకులు మైపాల్, సురేష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం

◆ ర్యాగింగ్‌కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు ◆ షి టీమ్ పోలీసులు

**దామరగిద్ద, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** దామరగిద్ద మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మహిళలరక్షణ కొరకు పోలీసు చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీటీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్‌కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది అని మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మాముఖ్య బాధ్యత. చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కర చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశచాలా కీలకం. కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా షి టీమ్ 8712670398 నెంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని షి టీమ్ పోలీసులు చెన్నయ్య,బాలరాజు,జ్యోతి, కవిత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు

**బిజినేపల్లి, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** రోబోటిక్స్ టెక్నాలజీతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని సోహం అకాడమీ ప్రతినిధి ప్రహర్ష అన్నారు. పాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రోబోటిక్స్ టెక్నాలజీ పై అవగాహన కల్పించారు.ప్రహర్ష మాట్లాడుతూ ప్రస్తుతం డిజిటల్, ఏఐ, రోబోటిక్స్ తదితర సాంకేతిక పరిజ్ఞానంతో విద్యాబోధన సాగుతోందన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుంచే రోబోటిక్స్ తరహా సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్పించాలని సూచించారు. దీంతో వారు శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని చెప్పారు. రోబోటిక్స్ టెక్నాలజీ పై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి అనిప్రిన్సిపల్ డా. పి రాములు అన్నారు.రోబోట్‌లకు మానవుల కంటే ఎక్కువ సామర్థంఉన్న కొన్ని సెన్సార్లు,యాక్చుయేటర్లు ఉంటాయని తెలిపారు.అనేక సందర్భాల్లో రోబోలు మనుషుల మాదిరిగా కాకుండా రోబోలు విసుగు చెందవని,అవి మళ్ళీ మళ్ళీ అదే పని చేయగలవని అన్నారు. మానవులకు సురక్షితం కాని వాతావరణంలో కూడా రోబోలు పనిచేయగలవని తెలిపారు.సదస్సులో అకాడమీ ప్రతినిధులు విద్యార్థులకు 21 రకాల ఆక్టివిటీస్‌పై అవగాహన కల్పించారు.అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. సదస్సులో అధ్యాపకులు డా.నాగరాజు, వెంకటేష్,ప్రకాష్, సోహం అకాడమీ ట్రైనర్‌లు వర్షిత, యామిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

**పెబ్బేరు, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తెలంగాణ త్యాగరాజ స్వామి వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ టియుడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన శ్రీనివాస్‌కు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన దేవన్నని,జిల్లా ఉత్తమఉపాధ్యాయులుగా ఎంపికైన దొడ్ల దయానంద్‌ని, తెలంగాణ మంగళ వాయిద్య కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కళాకారుల సంఘం అధ్యక్షులు దొడ్ల అనిల్ కుమార్ నాయి, ఉమ్మడి పెబ్బేరు మండలం ప్రధానకార్యదర్శి సన్నాయిల రంగస్వామి నాయి, అధ్యక్షులు వేంగడ్ల శ్రీనివాసులు నాయి, ఉపాధ్యక్షులు పరమేశ్ నాయి, కోశాధికారి చంద్రయ్య నాయి బీచ్‌పల్లి రమేషనాయి,గోపాల్, రామాంజనేయులు, వరదరాజు, జ్ఞానేశ్వర్, వినయ్, రమేష్, సత్యనారాయణ, జితేంద్ర, కృష్ణా, నాయి సోదరులు పాల్గొన్నారు.

## పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో ధ్యాన కార్యక్రమం

**ఊట్కూర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** పిరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో జిపియస్ ఊట్కూర్ పాఠశాలలో ధ్యానంపై అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ సొసైటీ సభ్యురాలు సుజాత విద్యార్థులకు ధ్యానం యొక్క ప్రాముఖ్యత, ధ్యానం ద్వారా కలిగే మానసిక శాంతి, ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు ఆమె సూచనలతో ధ్యానంలో నిమగ్నమయ్యారు.ధ్యానం ద్వారా చదువులోనూ, జీవితంలోనూ విజయం సాధించవచ్చని విద్యార్థులు ఆసక్తిగావిన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని పద్మావతి, ఉపాధ్యాయులుగోవర్ధన్, మధురి,కిరణ్, నర్సిములు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాలలో గ్రామ పాలన అధికారుల బాధ్యతలు

**ఇటిక్యాల సెప్టెంబర్12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ధరణి పోర్టల్ స్థానంలో భూభారతి పోర్టల్ 2025 ఆర్ ఓ ఆర్ చట్టం అమలు చేస్తుండగా రెవెన్యూ శాఖను పకడ్బందీగా అమలు చేసేందుకు గ్రామ పాలన అధికారుల ను ప్రభుత్వం నియమించగా ఉమ్మడి ఇటిక్యాల మండలంలోని 6 రెవిన్యూ గ్రామాలకు గ్రామ పాలన అధికారులుగా నియమిస్తూ గురువారం జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ నియామక పత్రాలను ఇచ్చారు. ఈ నేపథ్యంలో శుక్రవారం గ్రామ పాలన అధికారులు నియామక పత్రాలతో తహసిల్దార్ కార్యాలయాలలో రిపోర్టు చేశారు. ఇటిక్యాల మండలానికి సంబంధించి తహసిల్దార్ వీరభద్రప్పను కలిసి ఎంపికైన గ్రామ పాలన అధికారులు బాధ్యతలు తీసుకున్నారు. ఇటిక్యాల మండల కేంద్రానికి జి రవీందర్.షాబాదు. జి.నర్సింహులు వావిలాల ఎన్. నరేష్. చాగపురం బి. నాగరాజు. ఎర్రవల్లి మండలంలోని తిమ్మాపురం గ్రామానికి జి. వెంకటేష్. వేముల రెవెన్యూ గ్రామానికి గౌరి ఎంపిక కాగా తహసిల్దార్ నరేష్‌ను కలిసి వారు బాధ్యతలు తీసుకున్నారు.ఈ సందర్భంగా తహసిల్దార్ వీరభద్రప్ప మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలులో భాగంగా జీపీవోల నియామకాలను చేపట్టినట్లుతెలిపారు.భూ సంబంధిత విధి నిర్వహణలో పారదర్శకతతో, నిబద్ధతతో న్యాయబద్ధంగా పని చేయాలని గ్రామపరిపాలనఅధికారులకు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు భూములు, సర్వే నంబర్లు, చెరువులు, కుంటలు, శిఖం భూములు, ఎఫ్టీఎల్,బఫర్ జోన్ల పర్యవేక్షణ.. తదితర ప్రభుత్వ పరిపాలన వ్యవహారాలన్నీ సమర్థవంతంగా పర్యవేక్షించాలన్నారు. గ్రామీణ స్థాయిలో అన్ని ధ్రువీకరణపత్రాల విచారణ సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు అర్హులైన లబ్ధిదారులకు అందించేందుకు ఎంపికలో నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా వ్యవహరించడమే కాక, గ్రామస్థాయిలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయకర్తలుగా కూడా జీపీవోలు పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ నందిని. ఆర్ ఐ మదన్ మోహన్. తదితరులు ఉన్నారు..

## శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

**వెల్దండ, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మండల ఆర్యవైశ్య సంఘం ఉప్పు అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా బికుమాండ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పాలాది సంతోష్, కోశాధికారి జూలూరి సైదులు్ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. సమావేశంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, టూర్ కమిటీ సభ్యులు పూరి వజ్రలింగం, జూలూరి కుమారస్వామి, పూరి వజ్ర లింగం, మిర్యాల రాజయ్య,జూలూరి బాలస్వామి,బాదం జగదీశ్వర్, ఆలంపల్లి కృష్ణ, పూరి శివ, బికుమాండ్ల రాజు, పసుపుల రాఘవేందర్, పూరి అనిల్, తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ

**నర్వ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులై బేస్మెంట్ లెవెల్ నిర్మాలు పూర్తి చేసిన వాళ్లకు ఆర్థిక సాయం అందించే ప్రక్రియలో భాగంగా జంగరెడ్డిపల్లి గ్రామానికి చెందికాట్రావత్ సోనీ తండ్రి సూర్య నాయక్,భారతి భర్త రాజేష్ నాయక్ లకు ఒక్కొక్కరికి 1 లక్ష రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్ ఎంపిడిఓ శ్రీనివాసులు తో కలిసి శుక్రవారం అందజేశారు.ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మఇళ్ల పథకానికి వేగంగా అడుగులు పడుతున్నాయన్నారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి కృషి తోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి దశ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఇళ్ల నిర్మాణ దశలవారీగా మొత్తం 5లక్షల రూపాయలు మంజూరు చేయనుంది ప్రభుత్వం.బేస్మెంట్ తర్వాత లక్ష..గోడలు పూర్తయ్యాక లక్షా 25వేలు శ్లాబ్ తర్వాత లక్షా 75 వేలు.. ఇళ్లు మొత్తం పూర్తయ్యాక లక్ష రూపాయలు అందించడం జరుగు తుందని ఎంపిడిఓ శ్రీనివాసులు తెలిపారు. ప్రతి ఒక్కఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మానాలు ప్రారంభించాలని సూచించారు.

## సీహెచ్‌సీ రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలి

■ రాష్ట్ర హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు



వివరాలు అడిగి తెలుసుకుంటున్న కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, కలెక్టర్

**నారాయణ పేట, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా కోస్గి సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రంలోని ఇతర ఆరోగ్య కేంద్రాలకు ఆదర్శంగా నిలవాలని రాష్ట్ర హెల్త్, మెడికల్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు తెలిపారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌తో కలిసి ఆమె సీహెచ్‌సీని సందర్శించారు. గైనిక్, పీడియాట్రిక్, సర్జికల్ వార్డులు ట్రైఏజ్,ఆపరేషన్ థియేటర్ తదితర విభాగాలను పరిశీలించారు చిన్నారుల వార్డులో రోగులతో మాట్లాడుతూ వారికి తగిన వైద్యం అందుతున్న విధానంపై తెలుసుకున్నారు. డెంగ్యూ కేసుల వివరాలు గ్రామాల వారీగా సమర్పించాలని జిల్లా వైద్య అధికారి డా.జయ చంద్రమోహన్‌ను ఆదేశించారు. ఓపీ ఐపీ రికార్డులు ల్యాబ్ టెస్టులు,ఈసీజీ డెంటల్ ఎక్స్ రే,డెర్మటాలజీ ఈఎన్టీఆప్తాల్మాలజీ తదితర సేవలను విస్తరించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే కోస్గిలో బ్లడ్ స్టోరేజ్ యూనిట్ ఎన్‌సీడీ ట్రైనింగ్ సెంటర్ స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఫార్మసీ సిస్టమ్ ఎంట్రీ జనరిక్ స్టోర్ ప్రైవేట్ ఆస్పత్రులఎంపానల్ వంటిఅంశాలపై దృష్టిసారించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్ కుమార్, టీజీ ఎమ్మెస్ ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ ఫణీంద్రరెడ్డి, ఈడీ కౌటిల్య, సీఐఓ మంజునాథ్ నాయక్ ఇతర అధికారులు వైద్యులు పాల్గొన్నారు.

## ఎంపి డికే అరుణను కలిసిన బంగ్ల లక్ష్మికాంత్‌రెడ్డి



**నర్వ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** శుక్రవారం మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు, తెలంగాణ యస్‌యఫ్‌సి చైర్‌పర్సన్ డీకే అరుణను హైదరాబాద్ జూబ్లీ హిల్స్ లోని తన నివాసంలో నర్వ మండల కేంద్రానికి చెందిన బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మక్తల్ నియోజకవర్గం, కృష్ణా రైల్వే స్టేషన్లో 3 సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను నిలిపే విధంగా కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఆత్మకూరు మండలంలోని విద్యా, వైద్యం, రవాణా, రోడ్ల మరమ్మతులు, వీధిదీపాలు, మంచినీటి సమస్యలపైన చర్చించారు. ఈ విషయాలపై సాను కూలంగా స్పందించిన ఎంపి అరుణ మాట్లాడుతూ త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని, ఆత్మకూరు మండల అభివృద్ధికి కావాల్సి నన్ని నిధులు సమకూరుస్తానని, అదేవిదంగా 17నమన ప్రధాని నరేంద్రమోడీ జన్మదినాన్ని పురస్క రించుకొని రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి ఎక్కువమంది కార్యకర్తలనుండి రక్తదానం చేయించాల న్నారు. 18,19వ తేదీలల్లో మక్తల్ నియోజకవర్గంలో పర్యటిస్తానని తెలిపారు. ఎంపిని కలిసిన వారిలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వలబాల్‌రాజు,బీజేపీ రాష్ట్రకౌన్సిల్ సభ్యులు కంబళాపురం రాము, ఆత్మకూరు మండలం రూరల్ మాజీ బీజేపీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డిలు ఉన్నారు.

## జీవో 69 భూ నిర్వాసితులకు గుడ్ న్యూస్



మాట్లాడుతున్న జిల్లా రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్

**ఊట్కూర్, సెప్టెంబరు 12 ప్రభాత వార్త:** నారాయణపేట జిల్లా కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు శుభవార్త అందింది. ఇప్పటివరకు భూ నిర్వాసితులకు ప్రభుత్వం 14 లక్షల పరిహారం ప్రకటించగా, ఇది తక్కువగా ఉందని రైతులు పలుమార్లు ఆందోళనలు చేపట్టి, ధర్నాలు చేశారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఊట్కూర్‌మండల కేంద్రంలోని రైతు వేదికలో పునరావాసం, పునరాశ్రయం గ్రామ సభ జరిగింది. ఈ సభలో పాల్గొన్న జిల్లా రెవెన్యూ కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ కీలక ప్రకటన చేశారు. జీవో69 కింద భూములు కోల్పోతున్న రైతులకు 20లక్షల రూపాయల పరిహారం అందించనున్నట్లు తెలిపారు.కలెక్టర్ వివరాల ప్రకారం, పరిహారం పొందదలచిన రైతులు సమ్మతి పత్రాలు, పాస్ బుక్, బ్యాంక్ ఖాతా వివరాలు, ఆధార్ కార్డు వంటి పత్రాలను స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. గతంలో 14 లక్షల పరిహారం పొందిన వారికి కూడా సవరించిన మొత్తాన్ని చెల్లించనున్నట్లు స్పష్టం చేశారు. అదే విధంగా పూర్తిగా భూములు కోల్పోతున్న వారు పునరావాసం కోసం ప్రత్యేక దరఖాస్తులు చేసుకో వాలని సూచించారు. ఈ ప్రకటనతో రైతుల్లో సంతోషం నెలకొంది. తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో రామచంద్రనాయక్, తహసీల్దార్ రవి, ఎంపీడీవో ధనంజయ గౌడ్ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలి

**మాగనూర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** చెట్లను మనం కాపాడితే మనల్ని చెట్లు కాపాడతాయని నేరడగం ప్రాథమిక పాఠశాల హెచ్ఎం శాంత లక్ష్మి అన్నారు. మాగనూర్ మండల పరిధిలోని నేరడగం ప్రాథమిక పాఠశాలలో ఏక్ పేడ్ మాకే నామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం చెట్లను నాటారు.విద్యార్థి దశనుంచే పిల్లలకు చెట్లపైఅవగాహన కల్పించి,చెట్ల సంరక్షకులుగా తీర్చిదిద్దాలన్నారు. చెట్లను నాటి పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని అన్నారు. పాఠశాలసిబ్బంది సురేష్, నారాయణమ్మ,హారికతో పాటు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తరలింపు



అక్రమంగా మట్టి తరలిస్తున్న దృశ్యం

**నవాబుపేట, సెప్టెంబరు 12 ప్రభాత వార్త:** మండల కార్యాలయం సాక్షిగా మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాలకు మట్టి తరలి పోతుంది. అధికారులు అంధకారంలో ఉన్నట్టు స్పష్టంగా అనిపిస్తుంది. మండల కేంద్రంలోని శివారులో మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో నవాబుపేట నుండి మరికల్ వెళ్లే రహదారిలో గల నల్లగుట్ట (ఏనే) గుట్టను ఏలాంటి అనుమతులు లేకుండా జెసిబితో తవ్వుతూ, ట్రాక్టర్ల ద్వారా రహదారిపై నుండి మండల కార్యాలయం ముందునుండే ట్రాక్టర్లతో వెళుతున్న మొరంను తరలిస్తున్నా అధికారుల చూపు మాత్రం ఆవైపు పడటం లేదు. కొందరు జేసీబీ వ్యాపారస్తులు గ్రామస్తులను మచ్చిక చేసుకొని గ్రామస్తుల అవసరాల కోసమే గుట్టను తవ్వుతూ, అక్రమంగా అందినకాడికి సహజ సంపదను దోచుకుంటున్నారని స్థానికులు తెలిపారు. ఓ గ్రామస్తుడు ఫోన్ చేసి ఇతర గ్రామాలకు కాకుండా,గ్రామస్తుల అవసరాల మేరకు తీర్మానం చేసుకొని మొరం గ్రామస్తుల కోసమే ఒక్కో ట్రిప్పుకు రూ.400 నుండి 500లకు పోస్తున్నారని తెలిపాడు. ఏదైనా ఉంటె జేసీబీ యజమానితో ల్యాండ్ యజమానితో మాట్లాడుకోండని ఉచిత సలహా సైతం ఇవ్వడం కొసమెరుపు. అయితే గత సంవత్సరం గ్రామంలోని స్థానిక చెరువు సమీపంలో కూడా జేసీబీలతో యథేచ్చగా తవ్వకాలు చేస్తూ అక్రమంగా మట్టిని తరలించారు. జేసీబీవ్యాపారస్తులు పలువురు నాయకులను అడ్డం పెట్టుకొని గ్రామ అవసరాలకు వాడుకుంటున్నారని అధికారులు సైతం ఏలాంటి చర్యలు తీసుకోలేకపోయారన్నారు. ఇప్పుడు అక్రమార్కుల కండ్లు గ్రామ శివారులోని నల్లగుట్ట ఏనే,గుట్టపై పడటంతోఅధికారులు స్పందించకపోతే సహజ సంపద కొద్దీ రోజుల్లో మాయం అవుతుందని ఆందోళన చెందుతున్నారు. అయితే మండలంలోని గ్రామాల్లో గుట్టలు మాయం అవుతున్న పలు గ్రామాల్లో జేసీబీలతో తోడేస్తున్నా అధికారులు మాత్రం తమకేమి పట్టనట్లుగా వ్యవహరించడంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి.

## కేటీఆర్ భారీ గర్జనసభను జయప్రదం చేయండి

**గద్వాల టౌన్ , సెప్టెంబర్12, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌యస్ పార్టీదే భౌష్యత్తు వుంటుందని స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్, గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడులు అన్నారు. శుక్రవారం గద్వాల నియోజకవర్గం కె.టీ.దొడ్డి మండల కేంద్రంలోనీ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో వీరు ప్రత్యేక సమావేశమై దిశ నిర్దేశం చేశారు. అనంతరం కొండాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డిని కలిసి,బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు.మన గద్వాల నియోజకవర్గానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వస్తున్న నేపథ్యంలో గ్రామాలలో నుంచి బిఆర్ యస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కేటీఆర్ సమక్షంలో పార్టీ లోకి చేరికలు ఉంటాయని తెలిపారు.కార్యక్రమంలో జాంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి,జి. రాఘువేంద్ర రెడ్డి,చక్రధర్ రావు,శ్రీనివాస్ గౌడ్,మోనేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వ్యాన్ బోల్తా

### తప్పిన ప్రమాదం



బోల్తా పడిన స్కూల్ బస్సు

**అలంపూర్, సెప్టెంబర్12, ప్రభాతవార్త:** గట్టు మండల పరిధిలోని జ్ఞాన సరస్వతి అరగిద్ద స్కూలు యజమాన్య నిర్లక్ష్యం వల్ల మినీ బస్సు బోల్తా పలువురు విద్యార్థులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే..మండలంలోని సల్కాపురం నుంచి అరగిద్దకు 20మంది పిల్లలతో వెళ్తున్న జ్ఞాన సరస్వతి స్కూల్ మినీ వ్యాన్ బోల్తా పడింది. ప్రయివేట్ స్కూల్ బస్సుల పైన అధికారులు కఠినమైన చర్యలు తీసుకోకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, సీట్ల పరిమితి కన్నా ఎక్కువ గొర్రెమందల్లా ఎక్కించుకొని రావడం క్లీనర్ లేకపోవడం వలన ప్రమాదాలకు ప్రధాన కారణం అని టిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య ఆరోపించారు. పలుమార్లు జిల్లా రవాణా శాఖఅధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. బస్సుల్లో క్లీనర్ లేకుండా ,ఫస్ట్ ఎయిడ్ కిట్ బాక్స్,ఫైర్ సేఫ్టీ పర్మిట్, ఫిట్నెస్, ఇన్సూరెన్స్ లేకుండానే నిర్లక్ష్యంగా నడిపిస్తున్నారని ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.చిన్నారులకు ఎలాంటి ప్రాణాపాయం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

## 'మన ప్రజాపాలన ప్రగతి వైపునకు తెలంగాణ పయనం'

- పుస్తకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి
- సీఎంకు అంకితమిచ్చిన రచయిత ముచ్చర్ల దినకర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్12 ప్రభాతవార్త:** 'మన ప్రజా పాలన ప్రగతి వైపునకు తెలంగాణ పయనం' అనే పుస్తకాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హైదరాబాదులోని జూబ్లీహిల్స్ తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత, తెలంగాణ సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు ముచ్చర్ల దినకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పుస్తకాన్ని అంకితం ఇచ్చారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 20 నెలల్లో తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ప్రజా పాలన ప్రభుత్వం చెపట్టిన కార్యక్రమాలను పుస్తకరూపంలో తీసుకు రావాడాన్ని అభినందించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 7డిసెంబర్ 2023న ప్రజాపాలన ప్రభుత్వం ఏర్పడిందని, ఆనాటి నుంచి చేపట్టిన అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయడం కోసం 18 నెలల పాలనపై వివిధ పత్రికల్లో రాసిన 18వ్యాసాలతో ఒక పుస్తకంగా ప్రచురిండం అభినందనీయమన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా దేశంలో కులగణనకోసం తెలంగాణ ప్రభుత్వం ముందు వరసలో నిలబడిందన్నారు. దేశానికే దిక్సూచి తెలంగాణలో కులగణన, బీసీ డిక్లరేషన్ బిల్లు తెలంగాణ చారిత్రక నిర్ణయం తోపాటు మూడు దశాబ్దాల పోరాటం ఎస్సీ వర్గీకరణ అమలు, యంగ్ ఇండియా, వరి పంట బోనస్, పాటకు పట్టాభిషేకం, మామ్మనూరు ఎయిర్‌పోర్టు, మూసి మణిహారం, హైడ్రాను స్వాగతిస్తున్న తెలంగాణ, కృష్ణా నదిలో తెలంగాణ నీటివాటా తేల్చాల్సిందే, ప్రపంచ అందాల పోటీలు తోపాటు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈ పుస్తకంలో నప్రచురించడంపై దినకర్‌ను సీఎం ప్రశంసించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, పుస్తక రచయిత ముచ్చర్ల దినకర్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి



ఇందిరమ్మ ఇళ్ల ప్రొసిడింగ్ పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్దిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమ యంలో ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీ లో భాగంగా ఇప్పటికే రెండుగ్యారెంటీ లను పూర్తి చేయడం జరిగిందనీ, మహిళలకు ఫ్రీ బస్, 500 రూపాయల సబ్సిడీ గ్యాస్ సిలిండర్ల,200 యూనిట్ల ఉచిత కరెంటు, రైతులకు రైతు రుణ మాఫీ రైతు బంధు, రేషన్ కార్డులు, సన్న బియ్యం అందించడం జరుగుతుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల సొంత ఇంటి కళ నిరవేరిందన్నారు. ఇల్లు కట్టుకోవడానికి స్థలం వున్న లబ్దిదారులకు ప్రభుత్వముఐదు లక్షల రూపాయలు ఖర్చు పెట్టి ఇందిరమ్మ ఇల్లు ద్వారా ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లును కట్టించి ఇవ్వడం జరుగుతుందన్నారు. గద్వాల నియోజకవర్గ లో మొదటి విడతగా 3500ఇండ్లు మంజూరు కావడం జరిగిందనీ,ఇందులో గద్వాల టౌన్ 138 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ఇల్లు లేని పేదలకు అందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. భవిష్యత్తులో గద్వాల టౌన్ అన్ని రంగాలలో అభివృద్ధి చెందే విధంగా నా వంతు కృషి చేస్తానన్నారు. ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదనీ, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్‌గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ కౌన్సిలర్స్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణయాదవ్



మాట్లాడుతున్న కృష్ణ యాదవ్

**మహబూబ్‌నగర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఫీజ్ రియంబర్మెంటు, ఉపకార వేతనాల నిధులను వెంటనే విడుదల చేయాలని బిసి సేనరాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లోని బీకే రెడ్డి కాలనీ లోని బీసీ బాలుర కళాశాల హాస్టల్‌లో బీసీ జాగృతి సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో కృష్ణయాదవ్ మాట్లాడారు. నాలుగు సంవత్సరాలు,బకాయి ఉన్న, విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్‌మెంటు నిధులు ఆరు వేల కోట్ల రూపాయలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సకాలంలో ఫీజుల, ఉపకార వేతనాల నిధులను సకాలంలో విడుదల చేయకపోవడం వల్ల బీసీ,ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేద విద్యార్థులు మధ్యలోనే చదువులుమానుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు దాటిన విద్యా వ్యవస్థ పై సరైన దృష్టి పెట్టడం లేదని, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేదిలేదని, విద్యార్థుల బకాయినిధులను తక్షణ మే విడుదల చేయాలని లేనియెడల విద్యార్థులతో కలిసి బీసీ జాక్స్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చ రించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నరేందర్, నవీన్, హరి, రాము, ప్రవీణ్, శ్రీకాంత్, హరిప్రసాద్ పాల్గొన్నారు.

## మంత్రి వాకిటి శ్రీహరి చిత్రపటానికి క్షీరాభిషేకం

**ఆత్మకూర్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** మక్తల్ నియోజకవర్గం రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేసేందుకు జత విధాల ప్రయత్నిస్తున్నారని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కల్లుగీతా పారిశ్రామిక విభాగం రాష్ట్ర చైర్మన్ నాగరాజుగౌడ్ తదితరులు అన్నారు. గత శాసనసభ ఎన్నికల సమయంలో నియోజకవర్గ శాసన సభ్యులుగా ఉండి ఇచ్చిన మాట ప్రకారం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు డ్యాంకు సమాంతరంగా మండలంలోని జూరాల గ్రామం వద్ద బ్రిడ్జి నిర్మాణం కోసం చర్యలు తీసుకుంటానని ఇచ్చిన హామీ మేరకు తదనుగుణంగా 121 కోట్ల నిధులను విడుదల చేసి జూరాల గ్రామం వద్ద బ్రిడ్జి ఏర్పాటు కోసం జీవో జారీ చేయడం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి వాకిటి శ్రీహరికి శుక్రవారం సాయంత్రం పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ నేతలు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టేందుకు రాష్ట్ర మంత్రివర్యులు వాకిడి శ్రీహరి రాజకీయాలకతీతంగా చేస్తున్న అభివృద్ధికి ప్రతిపక్షాలు సహకరించి అభివృద్ధికి తోడ్పాటున అందించాలి అని వారు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్ మక్తల్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు తులసిరాజుయాదవ్ పట్టణకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు కాంగ్రెస్ నాయకులు దామోదర్ మణివర్ధన్‌రెడ్డి,, గణేష్, అశోక్, తదితరులతోపాటుగా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు అండగా ప్రజా ప్రభుత్వం

నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి

**బిజినేపల్లి, సెప్టెంబరు 12 ప్రభతవార్త:** ఆపదలో ఉన్న అభాగ్యుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న గుడ్లనర్వ లేట్ల వెంకటయ్యకు ఆరు లక్షల ఎల్‌ఓసిని అందజేశారు. గత 20 రోజుల క్రితం నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటయ్యను స్వయంగా ఆసుపత్రిలో కలిసి సంబంధిత డాక్టర్ ద్వారా ఆరోగ్య విషయాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఎమ్మెల్యే వెంట గుడ్లనర్వ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలస్వామి తదితరులున్నారు.



ఎల్ఓసి లెటర్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## టైక్వాండో క్రీడలను ప్రారంభించిన జోగులాంబ అడిషనల్ కలెక్టర్

**గద్వాల టౌన్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్ లో శుక్రవారం మూడవ తెలంగాణ స్టేట్ ఇంటర్ డిస్టిక్ టైక్వాండో ఛాంపియన్షిప్ క్రీడలను జిల్లాఅడిషనల్ కలెక్టర్ లక్ష్మీ నారాయణ ముఖ్యతిదులుగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవంలో డివైఎస్ఓ. జితేందర్, రిటైర్డ్ డి వైఎస్ఓ. బీఎస్.ఆనంద్, తెలంగాణ స్టేట్ తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కె. శ్రీహరి మాస్టర్ లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి క్యాడెట్ "సీనియర్" విభాగంలో 800 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగిందనీ, ఈ ఇంటర్ డిస్ట్రిక్ట్ క్రీడల్లో గెలుపొందిన వారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, రాయ బరేలి జిల్లాలో నవంబర్ 7వ తేదీ నుండి 10 తేదీ వరకు జరగబోయే జాతీయ స్థాయి తైక్వాండో క్రీడల్లో పాల్గొంటారని జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ ఆచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ టైక్వాండో స్టేట్ ట్రెజరర్ సంతోష్, వెంకటస్వామి, టెక్నికల్ కమిటీ చైర్మన్ తెలంగాణ స్టేట్‌టైక్వాండో అసోసియేషన్, గద్వాల జిల్లా సీనియర్ క్రీడాకారులు పి ఎస్. శ్రీనివాస్‌శెట్టి, రంగస్వామి,మారుతి,బాలకృష్ణ బి.రామాంజనేయులు, లింగేష్ శ్రీను, సుధీర్ కుమార్, తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రెసిడెంట్ సెక్రెటరీలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## రెండు ఇసుక టిప్పర్లు పట్టివేత

**మాగనూర్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు కర్ణాటక టిప్పర్లను శుక్రవారం తెల్లవారుజామున టాస్క్ ఫోర్స్, మాగనూర్ పోలీసులు సంయుక్తంగా దాడులు చేసి పట్టుకున్నారు. మాగనూర్ ఎస్సై అశోక్ బాబు వివరాల ప్రకారం రాత్రి వేళలో 100 డయల్ డ్యూటీలో ఉన్న సిబ్బంది నల్లగట్టు దగ్గర అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకున్నట్లు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. డ్రైవర్లు, ఓనర్ల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పర్మిషన్ లేకుండా అక్రమ ఇసుక తరలిస్తే కఠినమైన చర్యలు తప్పవని అక్రమార్కులను ఎస్సై హెచ్చరించారు.

## బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు ఇష్టంతో చదవాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**

సాధించాలన్నారు. గతంలో తను కూడా ఇంజనీరింగ్ చదువు పూర్తి చేసినప్పటికిని, ఇతరులతో ప్రేరణ పొంది ఐఏఎస్ కాగలిగానున్నారు. జీవితంలో చదువు చాలా ముఖ్యమైనదాని, చదువులను నిర్లక్ష్యం చేసి చాలా మంది విద్యార్థులు పాఠశాలలకు సక్రమంగా హాజరు కాకుండా పత్తి చేన్లలో పనులకు వెళ్తుండడం గమనించడం జరిగిందిని,హాజరు శాతం తగ్గిపోవడం వల్ల 10వ తరగతిలో ఆశించినంతగా ఫలితాలు రావడం లేదన్నారు. గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో 26వస్థానం సాధించినప్పటికిని, ఈసారి విద్యార్థులు జిల్లాలో 100 శాతం ఫలితాలు సాధించాలానే లక్ష్యంతో రెండు సెషన్లలో ప్రేరణ తరగతులను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు 10వ తరగతి చాలా ముఖ్యమైనదని, పాఠశాలలకు గైర్హాజరు కాకుండా 10/10 మార్పులు సాధించి భవిష్యత్తులో డాక్టర్లు,ఇంజనీర్లు, ఐఏఎస్‌లు అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘని, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మోటివేటర్ శ్రీనివాస్, వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## తప్పుడు కులధృవ పత్రంతో ఉద్యోగం

◆ దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన
◆ విచారణ చేపట్టాలని తహసీల్దార్‌కు వినతి

**నర్వ, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** తప్పుడు కుల ధ్రువీకరణ పత్రం పొంది ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నన్న విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్వ మండల పరిధిలోని యాంకి గ్రామానికి చెందిన డి.ఏడుకొండలు తండ్రి డి.రాములు ప్రస్తుతం మాగనూరు మండలంలోని అడవి సత్యారం గ్రామంలో పంచా యతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతడు 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శిగా హాల్ టికెట్ నెంబర్ 2621130 (ఎస్సీ) షెడ్యూల్డ్ కాస్ట్ జనరల్ కేటగిరీలో స్టేట్ ర్యాంక్ 26199లో ఎంపిక అయ్యాడు. నిజానికి ఇతడు బీసీ సామాజిక వర్గానికి చెందినవాడు.కానీ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వాడినని కొద్ది రోజుల క్రితం నర్వ మండల తహసీల్దార్ చేత తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని పొంది ఉద్యోగంలో చేరాడు. కావున తప్పుడు కుల ధ్రువీకరణపై విచారణ చేపట్టి ఈయనను వెంటనే ఉద్యోగంలో నుండి తొలగించాలని ఎంఆర్‌పిఎస్, అంబేద్కర్ సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తక్షణమే విచారణ జరిపిచర్యలు తీసుకోవాలని శుక్రవారం నర్వ తహసీల్దార్ మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్, జిల్లా నాయకులు గుడిసె వెంకటయ్య,శరణప్ప, పెద్దింటి ఆంజనేయులు, పుత్రసేన, వెంకటేష్, ఎంఎస్‌పి నాయకులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యతలేని రోడ్డు నిర్మాణ పనులు

**వెల్దండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రం నుండి కుప్పగండ్ల గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులలో భాగంగా నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులు అసంపూర్తిగా ఏమాత్రం ఇసుక లేకుండా డస్ట్‌తో నాణ్యతలేని బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారని బిజెపి ఆధ్వర్యంలో శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆచారి మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షులు మట్ట పరమేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో బీటీ రోడ్డు నిర్మాణం కొరకై బిజెపి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టామని, ప్రభుత్వం స్పందించి ఇటీవల రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇచ్చారని,ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకో వాలని అన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య గౌడ్, భీమయ్య, విజయ్‌కుమార్, విష్ణు, వేణుగోపాల్, భాను ప్రకాష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## గ్రామ పాలనాధికారులకు నియామక పత్రాలు అందజేత

**వెల్దండ, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో ఎంపికైన గ్రామ పాలన అధికారులకు తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కార్తీక్ కుమార్ నియామక పత్రాలను కొట్ర గ్రామానికి వినయ్,చెర్కూర్ గ్రామానికి ఆంజనేయులు, ముత్తమ్మలు వెల్దండ గ్రామానికి కిషన్ ప్రసాద్, అజిలాపూర్ గ్రామానికి రమేష్ బాబు, పెద్దాపూర్ గ్రామానికి శ్రీలతలకు శుక్రవారం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం అమలులో భాగంగా జిపిఓల నియామకాలు చేపట్టినట్లు భూ సంబంధిత పారదర్శకంగా నిబద్ధతతో న్యాయబద్ధంగా పనిచేయాలని గ్రామ పరిపాలన అధికారులకు సూచించారు.డిటి కిరణ్ కుమార్, ఆర్ఐ శంకర్ ఉన్నారు.

## సీతారాం ఏచూరికి ఘన నివాళి

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు12 ప్రభాతవార్త:** నారాయణపేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో శుక్రవారం అఖిలభారత సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శి సీతారామ ఏచూరి ప్రథమ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ సీతారం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ కోటకొండ గ్రామ కార్యదర్శి గుండెగారి దస్తప్ప మాట్లాడుతూ లౌకికవిలువల కోసం, భారత రాజ్యాంగ రక్షణ కోసం ఊపిరిఉన్నంతవరకు పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు ఎం.యాదగిరి, జి. మల్లేష్‌తో బాటు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

**లింగాల,సెప్టెంబరు12 ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపి,విద్యాబోధన చేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని పిఎస్ కొత్తకుంట పల్లి, ఆవుసలికుంట పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రకాల రికార్డులనుపరిశీలించారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యమైనదిగా ఉండాలని సూచించారు. తరగతి గదిలో ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవాలని, ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులతో చర్చించాలని సూచించారు.ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

**లింగాల, సెప్టెంబరు 12 ప్రభాతవార్త :** లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనడంరాజ్యాంగ వ్యతిరేకమని సేవలాల్ బంజార సంఘం అధ్యక్షులు, సూరపూర్ మాజీ ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులుగా ఉంటూలంబాడీలను ఎస్టీ జాబితానుంచి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై ఆపార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. 50 ఏండ్లుగా ఎస్టీ జాబితాలో ఉన్న లంబాడి గిరిజనులను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వారు ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు.అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీజేపీ పార్లమెంటు సభ్యుడిగా సోయం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని గతంలో డిమాండ్ చేశారని, దీంతో గిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించి లబ్ది పొందారని గుర్తు చేశారు. బీజేపీ సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఆనాడు ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారని తెలిపారు. అదే సోయం బాబురావు ఇప్పుడు కాంగ్రెస్లో చేరి అదే వైఖరిని అనుసరిస్తూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుతో కలిసి లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేయడం, ఆ పేరుతో విద్వేష ప్రసంగాలు చేస్తూగిరిజన తెగల్లో ఘర్షణ సృష్టించటం దారుణమని ఆరోపించారు. వాస్తవాలు తెలియకుండా గిరిజన తెగల మధ్య విద్వేషాలతో రెచ్చగొడితే ఉపేక్షించబోమని తెలిపారు.